క్లుప్తంగా

నేడు ఆర్ఎస్ఎస్ పథ సంచలన్

నారాయణపేట రూరల్: మండలంలోని శ్యాసన్‌పల్లిలో ఆదివారం సాయంత్రం 5గంటలకు ఆర్ఎస్ ఎస్ పథ సంచలన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ మండల కార్యదర్శి గణప శ్రీనివాస్ తెలిపారు. ఎక్లాస్‌పూర్ ఉపఖండం వార్షికోత్సవం సందర్భంగా ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు శ్యాసన్‌పల్లిలో పథ్ సంచలన్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా వల్లంపల్లి కృష్ణ మూర్తి, పాలమూరు విభాగ కార్యవహా పత్తికొండ రాము పాల్గొంటారని తెలిపారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

కోస్గి: కమిట్‌మెంట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తున్న ఆ సంస్థ స్థానిక ప్రతినిధులు నారాయణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి శంకర కంటి ఆస్పత్రి వారి సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించే ఈ కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముదిరాజ్ మండల స్థాయి సమావేశం

దామరగిద్ద: మండల స్థాయి ముదిరాజ్ సంఘం సమావేశాన్ని ఆదివారం మండల కేంద్రంలోని ఊరడమ్మ ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు నాయకులు మొగులప్ప తెలిపారు. వివిధ గ్రామాల ముదిరాజ్ నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

ఓపెన్ స్కూల్ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మరికల్: మండల కేంద్రంలోని ఓపెన్ స్కూల్ ఆవరణలో శనివారం జిల్లా కో- ఆర్డినేటర్ శివయ్య చేతుల మీదుగా ఓపెన్ పదవ, ఇంటర్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని ఈ నెల 11వరకు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కో- ఆర్డినేటర్ చెన్నారెడ్డి, జ్యోతి, రామలింగయ్య, రేణుక పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కోస్గి: మండల పరిధిలోని ముంగిమళ్ల ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, ఉమాదేవిలతోపాటు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు భానుప్రియ, కవితలను శనివారం సన్మానించారు. గ్రామ యువజన సంఘాలు, నాయకులు ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. హెచ్ఎం భానుప్రియ, రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మల్లికార్జున్, యువజన సంఘం ప్రతినిధులు మైపాల్ పాల్గొన్నారు.

పోలీసులపై పెత్తనం తగదు

మరికల్: చట్ట బద్ధంగా పనిచేసే పోలీస్‌స్టేషన్ వ్యవహారాల్లో కాంగ్రెస్ నాయకుల పెత్తనం తగదని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు పోలీసులను తమ బానిసలుగా చూడటం మానుకోవాలన్నారు. అధికార మదంతో బహుజన ఉద్యోగులను వేధిస్తే చూస్తు ఊరుకోమన్నారు. అశోక్, నర్సింహులు, అజయ్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే కొనుగోళ్లు

నర్వ: ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుపై వస్తున్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నామని పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో పీఏసీఎస్ ద్వారా ఐదు సెంటర్లను ఏర్పాటు చేసి 86,653 బస్తాలు కొనుగోలు చేసి.. కేటాయించిన రైస్‌మిల్లులకు పంపించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్‌కు ప్రభుత్వం విధించిన గైడ్‌లెన్స్ ప్రకారం ఐదు సెంటర్‌లకు ఇన్‌చార్జిలను నియమించి కొనుగోలు చేపట్టామన్నారు. అయితే చిన్నారెడ్డి అనే రైతు తన వ్యక్తిగత తగాదాలను సొసైటీ మీద రుద్దడం తగదన్నారు. ఈ ఘటనపై మరికల్ ఎస్ఐకు సమాచారం అందించి విచారణచేసి కేసునమోదు చేయమని చెప్పామన్నారు. రైతుల ద్వారా ఏ విచారణకై నా సిద్ధమన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మన్న, డైరెక్టర్లు వివేకానంద రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

విజయవంతం చేద్దాం

నర్వ: 317జీఓతో నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ స్థానికత ఆధరంగా కేటాయింపులు చేయాలని కోరుతూ నిర్వహించే నిరసనను విజయవంతం చేద్దామని నాయకులు అన్నారు. శనివారం మండలంలోని ఉన్నత పాఠశాలలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. శ్రీశైలం, ప్రకాష్, మధుసూదన్, రాజు, రఘు మన్యం, మురళీ, ప్రసాద్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా పాలనపై కళాప్రదర్శన

మరికల్: ప్రజాపాలన విజయోత్సవాలపై మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళ ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు.. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు కళాజాత ప్రదర్శనతో అవగాహన కల్పించారు. కళాజాత బృందం రవిశంకర్, కిరణ్, నర్సింహ, బాలయ్య, లక్ష్మి, అరుణ, సుగుణ పాల్గొన్నారు.


ధన్వాడలో క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న ఎంఈఓ గాయత్రి


ఊట్కూరులో బహుమతులు అందిస్తున్న నాయకులు


కోస్గిలో..

క్రీడలతో మానసిక ఉల్లాసం

కోస్గి రూరల్: క్రీడల ద్వారా విద్యార్థులు మానసికోల్లాసం, శారీరక ధృడత్వం, స్నేహభావం పెంపొందుతాయని ఎంఈఓ శంకర్‌నాయక్ అన్నారు. సీఎం కప్ పోటీలలో భాగంగా శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఆటలు ఆడటంతో శారీరక, మానసిక ఆరోగ్యాలు మెరుగుపడతాయన్నారు. అనంతరం వ్యాయమ ఉపాధ్యాయులు కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు.

మద్దూరు: ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా సీఎం కప్ క్రీడలను ఆర్‌డీఓ రాంచందర్, ప్రత్యేక అధికారి సుదర్శన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభించారు. ఇక్కడ గ్రామ పంచాయతీ స్థాయిలో క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప తెలిపారు. క్రీడాకారులతో అధికారులు పరిచయం చేసుకుని క్రీడలతో పోటీతత్వం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నర్సింహారెడ్డి, తహసీల్దార్ మహేష్‌గౌడ్, హెచ్ఎం సునీత పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ చాటాలి..

ధన్వాడ: గ్రామీణ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు, క్రీడల్లో ప్రతిభను చాటాలని ఎంఈఓ గాయత్రి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని శనివారం బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మట్లాడుతూ.. క్రీడల ద్వారా విద్యార్థులు మానసికోల్లాసం, ధ్రుఢత్వం, స్నేహభావం పెంపొందుతాయని, క్రీడల్లో ప్రతిభ గల విద్యార్థులను మరింత ప్రోత్సహం ఉంటుందన్నారు.


కన్మనూర్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ కొండన్న

కన్మనూర్‌లో..

మరికల్: మండలంలోని కన్మనూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడా పోటీలను ఎంపీడీఓ కొండన్న ప్రారంభించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన జట్టును ఎంపిక చేసి మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో ఆడిస్తామన్నారు. ఎంఈఓ మనోరంజిని, హెచ్ఎం బాలనారాయణ, రవికుమార్, వెంకటేష్, జ్యోతి, శ్రీకాంత్, రమేష్ పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని శనివారం సీఎం కప్ క్రీడలను ఎంఈఓ నిజాముద్దీన్ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా కారులను అన్ని రకాలుగా వారిని క్రీడల్లో నైపుణ్యత సాధించేందుకుగాను ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కిశోర్‌కుమార్, పీఈటీ రాఘవేందర్, సీఆర్‌పీ అమీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ గ్రామస్థాయి ఆటపోటీలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో క్రీడాపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ రామచంద్రాచారి, శ్రీనివాస్‌రావు, పీఈటీ నరేష్‌గౌడ్, హెచ్ఎం కల్పన పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సహం

మాగనూర్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రహ్మతుద్దీన్ అన్నారు. మండలంలోని మండల పరిషత్ క్రీడాపోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. క్రీడల్లో యువతకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్ఎం రాఘవేంద్రచారీ, పీడీ రాకేష్ శర్మ పాల్గొన్నారు.


మద్దూరులో క్రీడాకారులతో ఆర్‌డీఓ రాంచందర్


మాగనూర్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ


కృష్ణాలో..

ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం



నారాయణపేట రూరల్: ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ప్రజల కోసమే ఉంటూ, ప్రజలకే పని చేస్తామని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవ సభ శనివారం ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మొదటి పథకం మహిళల కోసం ఆర్టీసీతోనే ప్రారంభించామని గుర్తు చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్టీసీకి రూ. 46 కోట్ల ఆదాయం తెచ్చి పెట్టారన్నారు. అనంతరం రెగ్యులర్‌గా ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు డాక్టర్ విరోజా, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మహాలక్ష్మి, ఉత్తమ సేవలు అందించిన మహిళా కండక్టర్ రమాదేవిని శాలువాతో సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గందే అనసూయ, సదా శివారెడ్డి, కౌన్సిలర్లు సలీం, మహేష్, డిపో మేనేజర్ లావణ్య పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

పట్టణంలోని జాజాపూర్, కోటకొండ జెడ్పీ స్కూల్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు.. క్రీడ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీఈఓ గోవిందరాజులు, జీహెచ్ఎంలు సునీత, భారతి, డీఎస్ఓ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

అంబులెన్స్ సేవలు ప్రారంభం

దామరగిద్ద: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం వైద్యా ఆరోగ్య శాఖ ద్వారా కేటాయించిన అంబులెన్స్ సేవలను శనివారం ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ మేరకు.. ఆస్పత్రిలో అవసరమైన సదుపాయాలు వైద్యసిబ్బంది, 24/7 ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని డీఎంహెచ్ఓ ఎమ్మెల్యేను కోరారు. డీఐఓ శైలజ, ఏఎంసీ చైర్మన్ సదాశివారెడ్డి, పాల్గొన్నారు.

సీసీ పనులు ప్రారంభం

ధన్వాడ: మండలంలోని గున్ముక్లలో నూతనంగా నిర్మించిన సీసీరోడ్డు పనులు ఎమ్మెల్యే ప్రారంభించారు. కడపరాయుడి ఆలయం వరకు రూ.22లక్షలతో నిర్మాణం చేపట్టనున్న సీసీ పనులను ఆమె ప్రారంభించారు.

ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ

నారాయణపేట: పట్టణంలోని ప్రజా సంఘాలు, కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కో రుతూ ఎమ్మెల్యే కలిసి విన్నవించారు.

హిందువులపై దాడులు అరికట్టాలి


నిరసన ర్యాలీలో పాల్గొన్న యువకులు

కోస్గి రూరల్: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, స్వాముల అక్రమ అరెస్టులను అరికట్టాలని హిందు ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హిందు ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక రామాలయం చౌరస్తా నుంచి శివాజీ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ మాట్లాడుతూ హైందవ సమాజమంతా ఒక్కటై ప్రతి హిందువు ఏకతాటిపైకి వచ్చి సమిష్టిగా పోరాడాలని కోరారు. పలు హైందవ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

స్కావెంజర్ నియామకంలో అవకతవకలు

ఊట్కూరు: మండలంలోని కొత్తపల్లి పాఠశాలలో స్కావెంజర్ ఎంపికలో అవతవకలు జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతనెల క్రితం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో స్కావెంజర్‌ను ఎన్నుకున్నారు. గత 40ఏళ్లగా తక్కువ జీతంతో స్కావెంజర్‌గా పనిచేసి దేవరి చిన్నయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కమిటీ సభ్యులను కోరాడు. స్కావెంజర్ ఎంపికకు అభ్యర్థులు అధికంగా ఉండడంతో హెచ్ఎంలు ఎన్నిక చేపట్టాడు. కమిటీ సభ్యులు 11మంది ఉండగా సమావేశానికి 10మంది హాజరయ్యారు. చేతులు ఎత్తడం ద్వారా అభ్యర్థిని ఎన్నుకుందామని హెచ్ఎం రవీంద్రనాయక్ కమిటీ సభ్యులను కోరగా చేతులు ఎత్తితే గ్రామంలో సమస్యలు వస్తాయని కమిటీ సభ్యులు నిరాకరించారు. దీంతో పరోక్ష పద్ధతి ఓటు ద్వారా ఎన్నుకుందామని కమిటీ వారు తీర్మానించారు. దీంతో 10 మంది సభ్యులు ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా హెచ్ఎం సైతం ఓటు వేశారు. అనంతరం ఓట్లలెక్కింపు చేపట్టగా ఒకరికి 5ఓట్లు ఇంకొరికి 6ఓట్లు వచ్చాయి. దీంతో హెచ్ఎం తన ఓటును అవసరమైన వారికి వేసి గెలిపించుకున్నారని బాధితుడు దేవరి చిన్నయ్య తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆరోపించారు. నూతనంగా ఎన్నుకోబడిని స్కావెంజర్ శనివారం విధులు నిర్వహించేందుకు రాగా పలువురు ఆయనను అడ్డుకొని ఇంటికి పంపించారు.

బాల్యవివాహాల నిర్మూలన అందరి బాధ్యత


అవగాహన కల్పిస్తున్న కో-ఆర్డినేటర్ నర్సింహులు

కోస్గి రూరల్: బాల్యవివాహాలను నిర్మూలించడం మనందరి బాధ్యత అని మహిళ సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ నర్సింహులు అన్నారు. శనివారం గుండుమాల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలికలను రక్షిద్దాం-బాలికలను చదివిద్దాం అనే కార్యాక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ.. చిన్న వయస్సులో వివాహం చేసుకోవడంతో శారీరక సమస్యలు ఏర్పడుతాయని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలన జిల్లాగా మార్చేందుకు మనమంత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు విజయ్‌కుమార్, హెచ్ఎం శేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, మధుసూదన్, బాలకిష్టయ్య, లక్ష్మినారాయణ, వెంకటేష్, రాజు, మనోహర్, కవిత, రజిత పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడులు

మక్తల్: మండలంలోని టికులపల్లి శివారులో సాయంత్రం పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకుని టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులుచేసి 8మందిని పట్టుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా.. మండలంలోని టికుపల్లి శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బుల పందెం పెట్టుకుని పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకుని పోలీసులు దాడులు చేయగా 8మందిని పట్టుకుని వారి వద్ద ఉన్న రూ. 19వేల నగదు, 10బైకులు, 4 సెల్‌పోన్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం


విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

నర్వ: మండలంలోని పెద్దకడ్మూర్‌లో ఆలయంలో లక్ష్మీనర్సింహాస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన రుత్వికుల వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో శనివారం ఉదయం ప్రతిష్ఠాపనోత్సవాలను అర్చకులు అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి ప్రతిష్ఠాపన అనంతరం మహా మంగళహారతి నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అంజనేయస్వామి ఆలయ అర్చకులు చక్రపాణిజోషి, ప్రవీణ్‌కడ్మూర్, నిర్వాహకులు రేకుల ఆంజనేయులు, నర్సింహులు, అంజప్ప, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాల తనిఖీ

మరికల్: మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాలను శనివారం పేట ఈడీఎం విజయభాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వినియోగదారులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రతి మీసేవ కేంద్రం వద్ద నిబంధన మేరకు స్టేషనరి ధరల బోర్డులను విధిగా ఏర్పాటు చేయాలని సూచించారు. వినియోగదారుల నుంచి అధిక ధరలు తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎం రామ్మోహన్, నిర్వాహకులు చంద్రశేఖర్, భీంరాజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతి

మరికల్: హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్, మరికల్ మీదుగా రాయచూర్, బీజాపూర్ వరకు ప్యాసింజర్ రైలును నడిపించాలని బీజేపీ నాయకులు శనివారం ఎంపీ డీకే. అరుణకు విన్నవించారు. ఇందుకు స్పందించిన ఎంపీ కేంద్ర రైల్వేశాఖ మంత్రి, రైల్వే శాఖ అధికారులతో మాట్లాడి ప్యాసింజర్ రైలు నిడిపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నర్సన్‌గౌడ్, రాజేష్, వేణు, రమేష్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

కృష్ణా: మండలంలోని హిందుపూర్‌లో కస్తుర్బా బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ నిజాముద్దీన్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంతోపాటు వంట గదులు, పాత్రలు పరిశుభ్రంగా ఉండాలని నిర్వాహకులకు సూచించారు. ఎస్ఓ శాలిని, ఉపాధ్యాయులు పద్మ, సీఆర్‌పీ అమీన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

మక్తల్: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని సంగబండ గురుకుల పాఠశాలకు చెందిన శివమణి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ నెల8నుంచి 10 వరకు హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీ వేదవతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం

నారాయణపేట రూరల్: పట్టణంలోని కాశబెగుందే బనదేశ్వర స్వామివారి రథోత్సవం శనివారం అశేష భక్తజన సందోహం మధ్య వైభవంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి జల్దిబిందె ఊరేగింపు, పంచామృతాభిషేకం, బిల్వార్చన, పుష్పాలంకరణ చేపట్టి, పల్లకి ఊరేగింపు చేపట్టారు. అనంతరం భక్తులకు సర్వ దర్శనం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.



బూత్ కమిటీలు బలోపేతం కావాలి


బూత్ కమిటీలతో బీజేపీ నాయకులు

మరికల్: గ్రామ స్థాయిలో బూత్ కమిటీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని బీజేపీ జిల్లా నాయకులు నర్సన్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని పెద్దచింతకుంటలో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వరకు గ్రామ స్థాయిల్లో బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ కమిటీలు ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి గ్రామంలో కమిటీలను వేసి పార్టీని పటిష్ట పరుస్తామన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు భాస్కర్‌రెడ్డి, రాజేష్, రమేష్, వేణుగోపాల్, ఆంజనేయులు, సాయిరాం, నరేష్ పాల్గొన్నారు.

నర్వ: గ్రామ గ్రామాన బీజేపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బీజేపీ నాయకులు కుర్వ సత్యం అన్నారు. రెండు రోజులుగా మండలంలోని ఆయా గ్రామాల్లో బీజేపీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. శనివారం నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడిగా ముత్త వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కావలి మహేష్, రాఘవేందర్ ఇతర కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వావిళ్ల నరేందర్‌రెడ్డి, రాంపూర్ నర్సింహులు, కృష్ణయ్య, బీసం రామకృష్ణ, విజయ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన చెరువు కాల్వ పునఃరుద్ధరణ

కోస్గి: పట్టణ శివారులో పాలమూరు రోడ్డులో ఉన్న చెరువు కాల్వ, కల్వర్టును ఆక్రమించడంతో ఇరిగేషన్ అధికారులు కాల్వను తవ్వి పునఃరుద్ధరించారు. మహబూబ్‌నగర్-తాండూర్ జాతీయ రోడ్డు పక్కనే ఉన్న కాల్వను కొందరు ఆక్రమించి కాల్వను పూడ్చివేశారు. నాగుల చెరువు నుంచి పరం చెరువుకు వెళ్లే ఈ కాల్వ ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదు రావడంతో ఇరిగేషన్ ఏఈలు నిర్మల, పవన్‌రెడ్డి తమ సిబ్బందితో కలిసి కాల్వను తవ్వించారు. ఎవరైనా చెరువు కాల్వ, కల్వర్టులను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

సర్వే డబ్బులు విడుదల చేయాలి

మక్తల్: రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్‌పోలియో సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.. ఆశావర్కర్లకు రూ. 18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వేల పేరుతో ఆశావర్కర్లకు వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. పుంజనూరు ఆంజనేయులు, గోవిందురాజులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

కొత్తపల్లి: ఉమ్మడి మద్దూరు మండలం నుంచి నూతన మండలంగా ఏర్పాటును వ్యతిరేకిస్తూ వస్తున్న భూనీడు గ్రామస్తుల దీక్ష శనివారం నాటికి ఆరోరోజుకి చేరుకుంది. కొత్తపల్లి మండలంలో సమీకృత భవనాలు నిర్మించేందుకు కోడంగల్ పట్టణంలో మంత్రులచే శంకుస్థాపనలు చేసిన మా భూనీడులో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కొన్ని కార్యాలయాలను నిర్మించాలని దీక్షా శిబిరం నుంచి హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, మహిపాల్‌గౌడ్, సాయిలు, రాజు, భీంరెడ్డి, రామకృష్ణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేపట్టాలి

నారాయణపేట:పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు సరిగ్గా లేదని మరమ్మతు చేపట్టాలని కోరుతూ.. అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

పల్లెర్లలో మాక్ పోలింగ్

మద్దూరు: మండలంలోని పల్లెర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు హెచ్ఎం బాలయ్య తెలిపారు. ఈ ఎన్నికలు పోలీసు, ఆర్వో సిబ్బంది, పోలింగ్ ఏజెంట్లు, విద్యార్థులకు వ్యవహరించారు. ఈ పోటీల్లో నలుగురు విద్యార్థులు పాల్గొనగా ముగ్గురికి 25, 30, 40 ఓట్లు రాగా, గొల్ల రామేశ్వరీకి 82 ఓట్లు వచ్చాయి. ఈ విద్యార్థికి గెలుపు ధ్రువీకరణ పత్రం ఎన్నికల అధికారులు అందజేశారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

నర్వ: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా ప్రభుత్వంపై అసెంబ్లీలో చర్చించి ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి సంఘం నాయకులు వినతి చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు గడ్డం నర్సి ంహులు, పసుల నీరజ్, కావలి అయ్యన్న తదితరులు ఉన్నారు.